



# నాతి బైట కప్పులు

యండమూరి వీరేంద్రనాథ్

రెండున్నరయింది.

జుట్టులోంచి క్రిందికి జారిన చెమట "ఏంజిల్ ఫేస్"లో అద్దిన చెక్కిళ్ళని పాడు చెయ్యకుండా కర్చీఫ్‌తో అద్దుకొంటూ, "ఇట్స్ రియల్లీ హాట్ యార్" అంది సుమిత్ర.

ప్రేమ అవునన్నట్టు తలూపి, చుట్టూ పరికించి చూసింది.

బాల్కనీ బుకింగు దగ్గర క్యూ చాంతాడులా వుంది. అయిదు బెల్‌బాటమ్స్. ఒక గొట్టం, మళ్ళ రెండు బెల్ బాటమ్స్. ఓ పైజమా....ఇలా సాగిపోయింది. దానికి పక్కనే ఆడవాళ్ళ గుంపుంది. భారత దేశంలో స్త్రీ యింకా అబలే అన్న విషయాన్ని బలపరుస్తున్నట్టుగా ఆ గుంపు మొగవాళ్ళతో పోలిస్తే తక్కువగా వుంది.

"టిక్కెట్లు దొరుకుతా యంటావా?" అడిగింది సుమిత్ర.

"అటో టిక్కెట్లూ, ఇటో టిక్కెట్లూ యిస్తారుగా దొరకొచ్చు" అంది ప్రేమ

హాలు కాంపౌండులోకి జనం చీమల్లా వస్తున్నారు. సోడావాడు ఎడతెరిపి లేకుండా కొడ్తూనే వున్నాడు. క్రింద తరగతి బుకింగ్ దగ్గర ఏదో గొడవ జరుగుతోంది.

హాలు ముందంతా రంగురంగుల కాగితాలు అంటించేరు. పైన చిన్న చిన్న బల్బులు అమర్చేరు. "హౌస్ ఫుల్" బోర్డు వెనక్కి తిప్పిపెట్టి వుంచేరు. తప్పకుండా దాని అవసరం పడ్తుందని తెలిసినట్టు.

ప్రేమ అటూ, యిటూ చూస్తోంది.

మెయిన్ గేట్ కవతల రోడ్డుంది. రోడ్డుకి అవతలివైపు కిళ్ళీ కొట్టు వుంది, దానిముందు రెండు చిన్న బల్లలు వున్నాయి.

కిళ్ళీకొట్టు బల్లమీద కూర్చుని కొట్టు వాడితో సరసాలాడుతోంది ఓ పిల్ల. వాడు కసిరికొడ్తున్నా కదలకుండా అక్కడే నిలబడి నవ్వుతోంది. వాడు కూడా అంత

బలంగా కసిరికొట్టడం లేదు. నవ్వుతూనే వున్నాడు. అది అరటిపళ్ళ గెలమీద చెయ్యి వేసినప్పుడల్లా లాగిపారేస్తున్నాడు.

"వాళ్ళనేమంటారో తెలుసా?"

ఏమంటారన్నట్టు చూసింది సుమిత్ర.

"రోడ్ సైడ్ బిచెస్"

ఇంకోసారి అటు చూసి, కళ్ళు తిప్పుకొంటూ, "పైమెంతయింది" అడిగింది.

"పావుతక్కువ మూడు"

"అనాటమీ ప్రొఫెసరొచ్చుంటాడు"

"మనిద్దరం లేకపోవటంతో అనుమానం వచ్చే వుంటుంది—"

"అంత మందిలో తెలుస్తుందా పాడా-"

"రాగానే వాడి కళ్ళు మన కోసమే వెతుకుతాయి."

సుమిత్ర మొహం చిట్లించి "పోనిద్దూ, గ్రద్ద ముక్కు మొహమూ, వాడూనూ" అంది.

"ఈ ఒక్క సంవత్సరమూ ఎలానో ఒకలా గట్టెక్కేస్తే...." అంది ప్రేమ.

"ఈ ఇయరే కష్టం."

"అందమైన అమ్మాయిలకి ప్రతి సంవత్సరమూ కష్టమే—"

"ఏం—"

"అంత తొందరగా వదిలిపెట్టటానికి ప్రొఫెసర్లు ఒప్పుకోవద్దూ—"నవ్వింది.



"కోతిపిల్ల కోతికి ముద్దు"

ఫొటో : కె. బ్రహ్మానందరావు, మద్రాసు

"అటు చూడు" అంది ప్రేమ అకస్మాత్తుగా.

సుమిత్ర చప్పున అటు చూసింది.

కిళ్ళీకొట్టు దగ్గరకి ఓ రిక్షావాడు చేరేడు. ఆ పిల్ల వాడితో ఏదో మాట్లాడుతోంది. అరటిగెల చూపిస్తోంది. కిళ్ళీకొట్టువాడు నవ్వుతున్నాడు. రిక్షావాడు ఏదో అంటున్నాడు. కొట్టువాడు వంగేలోపులోనే అది గెలనుంచి ఓ ఆరు, ఏడు పళ్ళు తీసుకొని పక్క పాకలోకి పరుగెత్తింది. రిక్షావాడు

దీపావళి శుభాకాంక్షలతో

అమృతాంజన్

తలనొప్పులకు, జలుబులకు, నొప్పులకు ఇంటింటా ఉండవలసిన దివ్య ఔషధము






AM-1591 TEL

తలనొప్పులకు, జలుబులకు, నొప్పులకు ఉపశమనం కలిగించే అమృతాంజన్‌ను బాధగా ఉన్న చోట కొద్దిగా రాసి రుద్దండి. దానిలో చేరి ఉన్న పది శ్రేష్ఠమైన ఔషధాలు నిమిషాల మీద గుణం కలిగిస్తాయని మీరు తెలుసుకొంటారు. ఆదా చేసే పెద్ద సీసాలలోను, చిన్న సీసాలలోను తక్కువ వెలకు ఇమిడికగా చిన్న డబ్బాలలోను లభిస్తుంది.
అమృతాంజన్.
80 సంవత్సరాలకు పైబడిన నమ్మకమైన దివ్య ఔషధము
అమృతాంజన్ లిమిటెడ్

చిటుకులు :

## టూ లెట్

ఇల్లద్దెకు కావాలంటే చూడండి! ఆ
యిరుకు సందులో టూలెట్లు
ఇస్తారట "వాళ్ళ వాళ్ళు" దొరికితే
యిద్దరు పిల్లలు మించని పెట్టు
ఇల్లు నిక్షేపంలా వుంటుంది
బురదలో దిగబడ్డ సెలూన్లా
ఇల్లుగలావిడ కూడా "డిటో"
నగలు దిగవేసిన బెలూన్లా
సణుగుడమ్మ యింటి బామ్మగారు
సదా 'సంస్కృత" భాషలో
ఇంటాయన గొప్ప 'పాట'గాడు
అబ్కారీ పరిభాషలో
ఇంట్లోదిగినవాళ్ళకు ఖర్చు జాస్తి
ఇరుగమ్మ పేరే 'బసులమ్మ'
పొద్దుగూకులూ సందడికేం తక్కువ
—పొరుగమ్మ సూటిపోటీలమ్మ
బాత్‌రూం కామన్–అంటే
బావి చుట్టూ సరిగంగ స్నానాలు
లెట్రిన్‌కు లోగడియలేదు—ఇంటే
లోపల "దగ్గుతూ" కూచోడాలు
ఇన. సోమ, వాయువులు తప్ప
యింట్లోకి అందరూ రావచ్చు
జల్లుపడితే యిల్లంతా షవర్‌బాత్
కాదంటే కంచాలు, గిన్నెల్లూ పరవొచ్చు
ఇంతకూ యింటికి అద్దెంత?
మీరూ మేమూ యిచ్చుకోలేనంత!

—బండారు పర్వతాలరావు



తేబులోంచి డబ్బు తీసి కొట్టువాడి కిచ్చి పాకవైపు నడిచేడు.

"ఇప్పుడర్థమైందా—వాళ్ళని రోడ్‌సైడ్ బిచ్‌లని ఎందుకన్నారో—"అంది ప్రేమ.

ఏదో వింత చూస్తున్నట్టు నిలబడిపోయిన సుమిత్ర బిగబట్టిన ఊపిరి వదుల్తూ. "మై గాడ్—" అంది నమ్మలేనట్టు.

'ఏం- ఇటువంటి విషయాలు కథల్లో ఎప్పుడూ చదవలేదా?" అంది ప్రేమ.

"మరీ యింత పబ్లిగ్గానా...."

స్నేహితురాలికీ విషయమూ- సబ్జెక్టూ అసలు తెలీదని తెలియగానే ప్రేమకి దాన్ని మాట్లాడాలనే ఇంట్రస్ట్ పెరిగింది. ఇంకా చీప్‌గా వుంటార్ట. అరగ్లాసు టీ కోసం.... అని ఏదో చెప్పబోతూవుంటే, "ప్లీజ్...." డోన్టాక్ ఎబౌట్ దోజ్ రాటెన్ థింగ్స్ ఐ సే—' అంది వారిస్తున్నట్టు.

ఇంతలో ఒక రెండేళ్ళ కుర్రవాడు, వంటిమీద బట్టల్లేని వాడు- అస్థిపంజరంలా వున్నవాడు, తల్లి లోపలికి వెళ్ళటం చూసి, గుడిసె దగ్గరకు పరిగెత్తుకొంటూ వెళ్ళి, మూసివున్న తలుపుల్ని బాదసాగేడు. వాడి వళ్ళు తారులా నల్లగా వుంది. వాడి పొట్ట, తినటమే ధ్యేయంగా పెట్టుకొన్న శేట్‌జీ పొట్టలాగా బాగా పెరిగి వుంది. ఆకల్తో రోగనిరోధం తగ్గిపోయి కాలేయం పెరగటంవల్ల!

వాళ్ళే చూసి, కిళ్ళీకొట్టువాడు నవ్వుతూ ఏదో అరుస్తున్నాడు. వాడు వినకుండా తలుపులు బాదుతూనే వున్నాడు.

"వాడు దాని కొడుకు. చూసేవా వెంటి మెంటు ఎలా 'ప్లే' చేస్తుందో" అంది సుమిత్ర. "....ఆకలే ముఖ్యం కాదు మనిషికి—"

తాము అటు చూడటం ఎవరూ చూడటం లేదని నిశ్చయించుకొని, అటు చూస్తోంది ప్రేమ.

ఇంతలో తలుపు కొద్దిగా తెరుచుకొని ఓ చెయ్యి బైట కొచ్చింది. రెండు అరటి పళ్ళని వాడి కందించి, ఎంత స్పీడ్‌గా వచ్చిందో.అంత స్పీడ్‌గా వెళ్ళిపోయింది. తలుపులు మూసుకున్నాయి.

నోట మాట రానట్టు నిలబడిపోయే రిద్దరూ.

కిళ్ళీకొట్టు చెక్కకి అనుకొని, నేల మీద కూర్చుని తింటున్నాడు వాడు.

ప్రేమే ముందు తేరుకొంది. "చూసేవా? ఆకలి మనిషిని ఎంతకైనా దిగజారుస్తుంది" అంది ఈ సారి.

"నే నొప్పుకోను" అంది సుమిత్ర అటు వైపునుంచి కళ్ళు తిప్పుకుంటూ. ఎవరి గొడవలో వాళ్ళున్నారు. అంతా రణగొణ ధ్వనిగా వుంది. అందరి మొహాల్లోనూ విసుగు కనిపిస్తోంది. బ్రూస్‌లీ మాటిమాటికీ వీళ్ళనే చూస్తున్నాడు. సోడాలవాడు కొడ్తూనే వున్నాడు. పల్లీల వాడు గొంతు చించుకొని అరుస్తున్నాడు.

# సంగీతాలు : నిశ్శబ్దాలు

నాగరకత మనిషిమీద ప్రవహించే ఒక యుగీనవాంఛ
మన చేతుల్లో ఊపిరిపీల్చే ఒక నిరంతర సృష్టి:
మనం దర్శించే ప్రతి క్షణమూ మన నిరర్థక
భౌతిక క్షేత్రాల మీద జారిపోయే కాలం తాలూకు ఛాయ....
ఈ చీకటి కుటీరంలో ఒక అణురహస్యాన్నయి నా కేంద్రం కోసం
శతాబ్దాలుగా పరిభ్రమిస్తోనే వున్నాను—
ఏవో అర్థంలేని అక్షరాలు వాక్యాలై పద్య సమూహాలై
నావెంట ఈదుతున్నాయి; ఒక అనంత స్వాప్నిక
ధరిత్రిని నా ఛాతీపై ఆవిష్కరిస్తూ....
నా పెదవుల మీదినుండి దొర్లిపోయే ప్రతి శబ్దమూ
ఒక రసరాగ ఝరిలా ఈ కలల సితారు నరాలపై మూర్ఛిల్లుతూంది
నా ప్రియమైన నీతి శూన్యం ఈ నిశ్శబ్దాల
గొంతుకను ఒక రంగుల పాటతో తడుపుతుంది—
....తలుపుతీస్తే వ్రేలాడే ఖగోళ రాశి
నా ఈ చిన్న గదికి పహారా ఇస్తూ నక్షత్రమండలం; ఐంద్రజాలిక
జ్ఞాపకాల శ్వేత కేశపాశాలలో చిక్కుపడ్డ అఖండ రోదసి—
ఈ పద్యాల గర్భంలో ఒక శిశువు తన హేమంత శ్వాసకై తపిస్తున్నాడు
ఉక్కు గుడారంవంటి భ్రమల తీరాలు జయించి
ఒక ఉద్రిక్త ఉదయ పరంపర కోసం ఉచ్ఛ్వాసిస్తున్నాడు
నిజమైన సంగీతం....ఇదుగో. ఈ కాగితపు తెల్లదనం మీద
వాలిన ఈ దినం వినిపిస్తుంది, విను....స–రి–గ....

—వి. యస్. ఆర్. అవధాని

అడుక్కుతినే వాళ్ళని అడుక్కుతినేవాడిలా వున్న దౌర్భాగ్యుడు ఒక్కొక్కళ్ళ దగ్గరా నిలబడి ముట్టుకొని మరీ డబ్బులు అడుక్కొంటున్నాడు.

"ఆ అరటి పళ్ళకోసం ఆడది శీలాన్ని అర్పితం చేసుకొంటోందంటే - ఇట్స ఆఫుల్."

ప్రేమకీ ఈ దృశ్యాన్ని యిలా మొదటి సారి చూడటంవల్ల కొత్తగానేవుంది. కానీ స్నేహితురాలు అలా మాట్లాడింది కాబట్టి. సంభాషణ పొడిగించటానికి 'నే చెప్పేనుగా- ఆకలని-'అంది, ఆ విషయంమీద సర్వం తెలిసినట్టు.

"ఎంత ఆకలయితే మాత్రం....ఇంత పబ్లిగ్గా— మిట్ట మధ్యాహ్నప్పూట...." అంది సుమిత్ర. కనీసం రాత్రివరకూ ఆగొచ్చుగా, ఎండలో ఆ రిక్షావాడి చెమటా అదీ....ఉఫ్....హారిబుల్. ఊహించుకొంటేనే కడుపులో తిప్పుతోంది."

"ఇలాంటివాళ్ళ మూలానే ఆడదంటే "చీప్" అనే అభిప్రాయం మొగవాళ్ళకి కలుగుతోంది.

"పోన్లెద్దూ వెధవ టాపిక్...." అంది సుమిత్ర. జనం యింకా ప్రవాహంలా వస్తూనే వున్నారు. సైకిళ్ళు పక్కగా పెట్టి క్యూలో చేరిపోతున్నారు.

"టిక్కెట్టు దొరుకుతుందంటావా?"

"అనుమానవేఁ" అంది ప్రేమ చుట్టూ చూస్తూ.

ఆడవాళ్ళందరూ దూరంగా ఓ గుంపుగా నిలబడ్డారు, బుకింగ్ వాడు టిక్కెట్లు చకచకా యిస్తున్నాడు. గుంపులోంచి ఒకరొకరే బైటికి వస్తున్నారు. క్యూ దాదాపు చెదిరిపోయింది. గుంపులోపలికి దూరలేని వాళ్ళు బైట నిలబడి పెద్దమనిషి తరహాగా టిక్కెట్టు తీసుకొని వస్తున్నవాళ్ళని కసిగా చూస్తున్నారు. చూస్తుండగానే సగం టిక్కెట్లయిపోయేయి. "పోదావాఁ" అంది సుమిత్ర అటే చూస్తూ.

ప్రేమ మాట్లాడలేదు. బుకింగ్ నుంచి బైటకొచ్చినవాళ్ళు ఆడవాళ్ళని చూసుకొంటూ హాల్లోకి వెళ్తున్నారు.

క్రింది తరగతి టిక్కెట్లు అయిపోయినట్టున్నాయి. వాళ్ళూ వచ్చి. చేతులు మడుచుకొంటూ గుంపులోకి దూసుకుపోతున్నారు. ఆడవాళ్ళలోంచి కొందరు అప్పుడే వెళ్ళిపోవటానికి సన్నద్ధులాతున్నారు.

"అరగంట క్రిమినల్ వేస్ట్" అంది సుమిత్ర-"అదీ ఎండలో—"

"వేస్టేనంటావా?" స్నేహితురాలివైపు చూడకుండానే అంది ప్రేమ.

"ఇంకా నీకు హోప్సున్నాయా?"

అతడి చేతిలో టిక్కెట్టూ, పెదవుల మీద విజయ గర్వంతో కూడిన నవ్వూ వున్నాయి. పంటి రంగుకీ, జుట్టు రంగుకీ పెద్ద తేడా లేకపోవటంతో, చెమట నుదుటిమీద పట్టిందో జుట్టులోంచి కారిందో తెలియటంలేదు. వెనుక జేబులోంచి దువ్వెన తీసి క్రాపు దువ్వుకొని, లోపలికి వెళ్ళబోతూ, అతడు తమవైపు చూసేసరికి. ప్రేమ పెదవులు విడీ విడనట్టు నవ్వి "ప్లీజ్" అన్నట్టు చూసింది అర్థిస్తున్నట్టు.

అతను ఆగి, తననేనా అన్నట్టుచూసేడు క్షణంపాటు. ఆ క్షణంలోనే పది రూపాయల నోటు అందిస్తూ, "ఇఫ్ యూ డోంట్ మైండ్-" అంది.

"ఓ—ష్యూర్" అంటూ హుషారుగా ఆమె చేతిలోంచి నోటు అందుకొని మళ్ళీ గుంపులోకి జొరబడ్డాడు,

అతను జనాన్ని తోసుకొంటూ బైటకొచ్చేడు. ప్రపంచాన్ని గెలిచినట్టూ వున్నాడు. బనీన్ భుజందగ్గర కొద్దిగా చినిగినట్టుంది. అప్పుడే దువ్విన క్రాపు మళ్ళీ చెదిరిపోయింది. వీటిని దేన్నీ లక్ష్య పెట్టకుండా దగ్గరకొచ్చి, టిక్కెట్లు అందించేడు.

'చాలా థ్యాంక్సండీ" తియ్యగా అంది ప్రేమ.

"నో మెన్షన్ ప్లీజ్" చూపుడువేలితో జుట్టుపైకి తోసుకొన్నాడు.

ఇద్దరూ హాలులోకి నడిచేరు.

"నిజంగా నీ ధైర్యానికి మెచ్చుకోవాలి" అంది సుమిత్ర.

"ఆఁ—మెడికల్ కాలేజీలో చదువుతూ ఆ మాత్రం ధైర్యం లేకపోతే ఎలా—అవసరం మనది—"

"దొరక్కపోతే మాత్రం చాలా డిజప్పాయింట్ అయివుండేవాళ్ళం."

ఇద్దరూ కారిడార్‌లోకి వెళ్ళేరు. ప్రేమ ఫ్రూస్లీ టిక్కెట్టు అందిస్తూ కావాలని చెయ్యి తగిలించగా అంటిన చెమటని. "యార్డ్లీ" పౌడర్ అద్దిన చేతి రుమాల్తో సుతారంగా తుడుచుకొంటూ, "ఇట్స రియల్లి హాట్ యార్" అంది ప్రేమ.

"వియ్ విల్ హ్యావ్ కోకో కోలా బాస్"

ఆ తరువాత యిద్దరూ ఆ కారిడార్ చివరే వున్న డ్రింక్స టేబిల్ దగ్గరికి నడిచేరు.

★